# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 157
పేజీలు : 08 | వెల: రూ.5/-

మంగళవారం
మార్చి 18, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




## కేటీఆర్ ఫాం హౌజ్ లీలలు బయటపెడుతా

- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

8లో..




8లో..

## బాలికలే టార్గెట్

- కిలాడీ లేడీ అరెస్టు
- పోలీసుల అదుపులో మరో ఐదుగురు
- విచారణలో బయటపడ్డ ఘోరాలు
- వివరాలు వెల్లడించిన సీపీ సన్ ప్రీత్ సింగ్



8లో..

## పంప్ హౌస్ మోటార్ల ప్రారంభం

- నగరానికి విచ్చేసిన మంత్రులు ఉత్తమ్, పొంగులేటి

# పన్నులు కట్టట్లే..!







వివరాలు2లో..

**జీడబ్ల్యూఎంసీ లక్ష్యం రూ.118.08 కోట్లు**

- 50 శాతం దాటని వసూళ్లు
- పాత బకాయిలు రూ.24.02 కోట్లు
- మరో పది రోజులే గడువు
- వసూళ్లపై బల్దియా స్పెషల్ ఫోకస్
- జయ నర్సింగ్ కళాశాల సీజ్

వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తి, నీటి పన్ను వసూళ్లు అధికారులు, సిబ్బందికి ఒక సవాల్ గా మారుతోంది. మరో పది రోజుల్లో 2024–25 ఆరిక సంవత్సరం ముగుస్తున్నప్పటికీ లక్ష్యం 50శాతం మాత్రమే పూర్తి కావడంతో వారు తలలు పట్టుకుంటున్నారు. దీనికితోడు పాత బకాయిలు సైతం రూ.24.02 కోట్లు పెండింగ్ లోనే ఉన్నాయి. బల్దియా మేయర్, కమిషనర్ నిత్యం పన్ను వసూళ్లపై సమావేశాలు నిర్వహిస్తూ లక్ష్యం సాధించాలంటూ సిబ్బందికి టార్గెట్ పెడుతున్నా ప్రయోజనం చేకూరడంలేదు. నిర్ణీత సమయంలో పన్ను బకాయిలు చెల్లించాలంటూ ప్రచారం చేస్తున్నా స్పందించేవారు కరువయ్యారు. దీంతో పన్ను వసూళ్లపై గ్రేటర్ సిబ్బంది స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఉన్నతాధికారుల స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. పన్ను బకాయిదారులకు గతంలో నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్న బల్దియా అధికారులు మరో అడుగు ముందుకేసి ఆస్తులు సీజ్ చేస్తున్నారు. – వరంగల్ వాయిస్ ప్రతినిధి


EX-CENTRAL ARMED POLICE FORCE WELFARE ASSOCIATION
WARANGAL

Regd No. 669/2023

BSF CISF CRPF SSB ITBP ASSAM RIFLES

Email: excapfwfaw669@gmail.com Mobile : 9440447001

# పన్నులు కట్టట్లే..!

- జీడబ్ల్యూఎంసీ లక్ష్యం రూ.118.08 కోట్లు
- 50శాతం దాటని వసూళ్లు
- పాత బకాయిలు రూ.24.02 కోట్లు
- మరో పది రోజులే గడువు
- వసూళ్లపై బల్దియా స్పెషల్ ఫోకస్
- జయ నర్సింగ్ కళాశాల సీజ్

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ఆస్తి, నీటి పన్ను వసూళ్లు అధికారులకు తలనొప్పిగా మారింది. ఉన్నతాధికారులు నిత్యం సమావేశాలు ఏర్పాటు చేసి టార్గెట్లు పెడుతుంటే పన్ను బకాయిదారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో అయోమయ పరిస్థితి నెలకొంది. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి వంద శాతం పన్ను వసూళు చేయాలంటూ ఉన్నతాధికారులు ఖరాకండిగా చెబుతున్నారు. ఇందుకు సిబ్బంది శక్తి వంచన లేకుండా కృషి చేయాలంటూ హితబోధ చేస్తున్నారు. పన్ను వసూళ్లలో వెనుకబడిన వారిపై శాఖా పరమైన చర్యలుంటాయంటూ హెచ్చరిస్తున్నారు.

**లక్ష్యం రూ.118.08 కోట్లు..**

గ్రేటర్ వరంగల్ పరిధిలో 2,17,620 నివేశన గృహాలున్నట్లు అధికారులు లెక్క గట్టారు. వీరి ద్వారా ఆస్తి, నీటి పన్ను వసూళ్ల లక్ష్యం రూ.118.08 కోట్లుగా నిర్ణయించారు. ఈ మొత్తాన్ని 31 మార్చి 2025లోగా వసూళు చేయాల్సి ఉంది. దీనికి తోడు పాట బకాయిలు రూ.24.02 కోట్లు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లోనే ఉన్నాయి. అయితే మార్చి 15 నాటికి నగరంలోని 1,03,384 గృహ యజమానుల నుంచి రూ.59.04 కోట్ల ఆస్తి, నీటి పన్ను వసూళ్లు మాత్రమే పూర్తి చేశారు. మరో రూ.59.04 కోట్ల పన్నులు పెండింగ్ లోనే ఉన్నాయి. వీటితో పాటు పాత బకాయిలు రూ.5.33 కోట్లు మాత్రమే వసూలు చేశారు. ఇంకా పాత బకాయిలు రూ.18.69 కోట్లు పెండింగ్ లోనే ఉన్నాయి.

**గతేడాది 60 శాతమే..**

2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి, నీటి పన్ను వసూళ్ల లక్ష్యం రూ.97.66 కోట్లు కాగా అందులో రూ.63.96 కోట్లు మాత్రమే వసూలు చేయగలిగారు. అంటే 60 శాతం మాత్రమే పన్నులు వసూలయ్యాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో మార్చి 15 నాటికి 50శాతం మాత్రమే పన్నులు వసూలయ్యాయి. మరో పది రోజులు గడువు ఉన్నందున అధికారులు ఎంత ఒత్తిడి చేసినా మరో పది శాతం మాత్రమే పన్నులు వసూలుచేసే అవకాశం ఉంది. అంటే ఈ ఏడు పన్ను వసూళ్లు 60 శాతం దాటడం లేదన్నమాట.


వరంగల్ వాయిస్, ఫైల్ ఫోటో

**అధికారుల తప్పిదం..**

ఆస్తి, నీటి పన్ను డిమాండ్ నోటీసులను ప్రతి ఏడు ఆర్థిక సంవత్సరం మొదటిలోనే అంటే మే, జూన్ మాసాల్లోనే ఇంటింటికి అందజేస్తున్నారు. ఆ తర్వాత కొన్ని నెలల పాటు అధికారులు పన్ను వసూళ్లపై దృష్టి సారించరు. ఆర్థిక సంవత్సరం ముగింపులో మార్చి నెల రాగానే పన్ను వసూళ్లపై హడావిడి చేస్తున్నారు. అయితే మార్చి నెలలోనే పిల్లల బడి ఫీజులతోపాటు ఇతర పన్నులు చెల్లించాల్సి ఉండడంతో ప్రజలు పన్ను చెల్లింపులపై పెద్దగా ఫోకస్ పెట్టడం లేదు. దీంతో బకాయిలు ప్రతి ఏడు పేరుకుపోతున్నాయి. అలా కాకుండా మొదటి నుంచే పన్ను వసూళ్లపై దృష్టి పెడితే ఆర్థిక సంవత్సరం చివరిలో పెద్ద మొత్తంలో బకాయిలు లేకుండా చూసుకునే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**జయ నర్సింగ్ కాలేజీ సీజ్..**

గత మూడేళ్లుగా మున్సిపల్ కార్పొరేషన్ కు బకాయి పడిన ఆస్తి పన్ను రూ.44 లక్షలు చెల్లించని కారణంగా కమిషనర్ ఆదేశాల మేరకు హనుమకొండలోని జయ నర్సింగ్ కళాశాలను మంగళవారం బల్దియా అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ జయ నర్సింగ్ కళాశాల యాజమాన్యం కోర్టులో కేసు పెండింగ్ ఉందంటూ చెబుతూనే నర్సింగ్ కళాశాలను నడుపుతున్నారని ఆరోపించారు. దీనిని గుర్తించిన బల్దియా పన్నుల విభాగం అధికారులు రెడ్ నోటీస్ జారీ చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో నర్సింగ్ కళాశాల విద్యార్థులను, సిబ్బందిని బయటికి పంపించి కళాశాలను సీజ్ చేశామన్నారు. బల్దియా అధికారులు గత వారం రోజులుగా ప్రాపర్టీ టాక్స్ చెల్లింపు విషయంలో ఇప్పటికే సుమారు 356 ప్రాపర్టీలను సీజ్ చేయడం జరిగిందన్నారు. నగర ప్రజలు ప్రాపర్టీ, నల్లా బకాయి వెంటనే చెల్లించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ యూసుఫోద్దిన్, ఆర్ఐలు సురేష్, రజని, భరత్ చంద్ర, శ్రీకాంత్, బిల్ కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ దిశగా విశ్వవిద్యాలయాలు




**వరంగల్ వాయిస్, కేయూ :** బిజెపి ప్రభుత్వం విద్యారంగం, విశ్వవిద్యాలయాల్లో తీసుకువచ్చే సంస్కరణలు దేశ సమైక్య స్ఫూర్తికి ,లౌకిక వ్యవస్థ మనుగడకు, ప్రజల ఐక్యతకు, దేశ అభివృద్ధికి ప్రమాదకరంగా మారుతున్నాయని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పీడీఎస్ యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేయూ లైబ్రరీ నుంచి రెండో గేటు వరకు భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కామర్స్ సెమినార్ హాల్ లో పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటీ పృథ్వి అధ్యక్షతన 'యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు' నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ప్రొఫెసర్ వై.వెంకయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం విద్యారంగ నిర్వహణ పట్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించిన అధికారాలను కాలరాసే హక్కు కేంద్రానికెక్కడిదని ప్రశ్నించారు.? దేశ అభివృద్ధి, సమాజ పురోభివృద్ధి ధ్యేయంగా విద్య రంగంలో సంస్కరణలు తీసుకురావాల్సిన మోడీ ప్రభుత్వం, దేశంలో మతోన్మాద అభివృద్ధి, పెట్టుబడిదారుల ప్రయోజనాలే లక్ష్యంగా సంస్కరణలకు శ్రీకారం చుట్టడం దుర్మార్గమన్నారు. దేశంలోని విద్యావేత్తలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సలహాలు, సూచనలు తీసుకోకుండా ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో నూతన జాతీయ విద్యా విధానం-2020, యూజీసీ నూతన ముసాయిదా-2025 తీసుకు వచ్చిందని తీవ్రంగా ఆక్షేపించారు. దేశంలో, రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అభివృద్ధికి, నాణ్యమైన పరిశోధనలకు సరిపడా నిధులు కేటాయించకుండా, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వతంగా భర్తీ చేయకుండా విశ్వవిద్యాలయాలను పూర్తి సంక్షోభంలోకి నెట్టి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ లను నియమించే అధికారం గవర్నర్లకు అప్పగించడం రాజ్యాంగానికి విరుద్ధమన్నారు. పీడీఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోల మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశంలో మనువాద రాజ్య స్థాపనలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను, విశ్వవిద్యాలయాలను ప్రైవేటీకరిస్తూ, దళిత గిరిజన, బహుజన వర్గాల విద్య, ఉద్యోగ రిజర్వేషన్ అవకాశాలకు గండి కొడుతుందన్నారు. కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్, పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, భాస్కర్, ఎర్ర అఖిల్, నరేందర్, సాయి, సహాయ కార్యదర్శులు వెంకటేష్, సంధ్య, రాకేష్, సురేష్, కోశాధికారి మహేందర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, రాష్ట్ర నాయకులు పి.అనూష, కేయూ అధ్యక్షులు బి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య, గణేష్, యాదగిరి, వంశీ, వినయ్, శ్రీజ, సాధన, మల్లేష్, చారి, పెరియార్, శేఖర్ పాల్గొన్నారు.

# ఫొటో జర్నలిస్టులది ప్రత్యేక స్థానం

- గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు
- అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హైదరాబాద్ బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అనుబంధ సంఘం తెలంగాణ స్టేట్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫొటో జర్నలిస్టు అవార్డుల కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా అవార్డులు అందుకున్న వరంగల్ ఫొటో జర్నలిస్టులు వీరగోని హరీష్, గొట్టె వెంకన్న, దాసరి శ్రీనివాసులను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన మంగళవారం ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ముగ్గురు ఫొటో జర్నలిస్టులకు శాలువాలు కప్పి, మెమెంటోలను అందించి సత్కరించారు. ఫొటో జర్నలిస్టులకోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, ఫొటో జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గంగాధర్, కేఎన్ హరిలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు బొడిగె శ్రీను, యంసాని శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ గుంటి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశమంతా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

**అసెంబ్లీలో ప్రసంగించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** ఎస్సీ వర్గీకరణను కేంద్ర సర్వీస్ లలో అమలు చేయాలని, ఆ దిశగా అన్ని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టిన నేపథ్యంలో వర్గీకరణ అంశంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రసంగించారు. ఎస్సీ వర్గీకరణపై ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పును వెంటనే దేశ వ్యాప్తంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర సర్వీస్ లలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఆ దిశగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. దళిత సామాజిక వర్గం మొత్తం కూడా కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా నిలబడుతుందని వెల్లడించారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

■ జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఆలింకో పరికరాల పంపిణీ సద్వినియోగ పరుచుకొని విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని జిల్లా అదనపు స్థానిక సంస్థలు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ, అలింకో వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ, దివ్యాంగుల సాధికారత విభాగం పరిపాలనా నియంత్రణలో పనిచేస్తుంది. అలింకో కంపెనీ దివ్యాంగుల కోసం పునరావాస సహాయాలను తయారు చేయడం ద్వారా దేశంలోని దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ఇతర పునరావాస సహాయాల లభ్యత, ఉపయోగం, సరఫరా, పంపిణీని ప్రోత్సహించడం, ప్రోత్సహించడం, అభివృద్ధి చేయడం ద్వారా దివ్యాంగులకు సాధ్యమైనంతవరకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో పనిచేయడం జరుగుతుంది. జిల్లాలో, ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు సహాయక పరికరాల కోసం అలింకో స్క్రీనింగ్ క్యాంపును గత ఏడాది ఆగస్టు 8న నిర్వహించారు. మొత్తం 115 సీడబ్ల్యూఎస్ఎన్ పిల్లలు హాజరు కాగా అందులో 94 సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు వివిధ రకాల ఉచిత ఉపకరణాలకు ఎంపిక కావటం జరిగింది. ఈ ఎంపికైన వివిధ మండలాలకు చెందిన 94 సీడబ్ల్యూఎస్ఎన్ పిల్లలకు మొత్తం 202 పరికరాలను అందించడం జరిగింది.దివ్యాంగులకు విద్యా సేవలందిస్తున్న ఐఆర్పీలను,స్పెషల్ ఎడ్యుకేటర్లను అభినందించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత ఉపకరణాలను సరైన రీతిలో ఉపయోగిస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. జిల్లా సహితవిద్య కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈరోజు పంపిణీ చేసే ఉపకరణాలు విలువైనవని, ఉపకరణాలను ఎలా వాడుకోవాలో తల్లిదండ్రులకు వివరించి బాధ్యత ఐఆర్పీలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ రాజేశ్వరరావు, డీఎస్ఓ అప్పారావు, అలింకో ఇంచార్జి సురుష, మోహిత్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, ఐఈఆర్పీలు, దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అధికారులు లంచాలు ఆడిగితే ఏసీబీకి పట్టించాలి

◆ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లావుల హరికృష్ణ



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** కుల, ఆదాయ పత్రాలు ఇచ్చేందుకు నిరుద్యోగ యువతుల నుంచి లంచాలు తీసుకోవటం నేరమని ఇలాంటి వారిని ఏసీబీ ఆధికారులను పట్టించాలని కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షులు ఎల్లావుల హరికృష్ణ ప్రజలను సూచించారు. మంగళవారం స్థానికంగా నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో పలు ఆశ్చర్య, కీలక సూచనలు చేశారు. గత పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతో రాష్ట్రంలో నిరుద్యోగ వ్యవస్థ పెరిగి కుటుంబాలలో ఎన్నో ఆర్థిక సమస్యలు తలెత్తాయన్నారు. బీఆర్ఎస్ ను పారద్రోలాని నిర్ణయించుకున్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాసంక్షేమం కోసం పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజల దగ్గర నుంచి ఏ ఒక్క అధికారి లంచాలు తీసుకున్నా ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ కు ఫిర్యాదు చేసి ప్రజా కోర్టులో నిలబడతామని హెచ్చరించారు. లంచం అడిగితే ఏసీబీ అధికారుల ఫోన్ నెంబర్ 9440446146 కు ఫోన్ చేసి సంబంధిత అధికారులను రెడ్ హ్యాండ్ గా పట్టించి ఆదర్శంగా ఉండాలని కోరారు.

# వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలి

- లాభసాటి వ్యవసాయానికి పోరాటాలు నిర్మిద్దాం
- ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** భారతదేశంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను నేటికీ 75 శాతం మందికి ఉపాధినిస్తున్న మన వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టివేయ బడుతుందని తెలంగాణ రైతు సంఘం గౌరవాధ్యక్షుడు, ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక నాగరిక విలువలకు తగిన విధంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా నిర్మాణాత్మకంగా పని చేయడంలో చిత్తశుద్ధిని చూపలేక పోయిన కారణంగా చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం నిర్వహించ లేని స్తితికి నెట్టివెయ పడుతున్నారన్నారు. మంగళవారం గీసుకొండ మండలం వంచనగిరి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు మోకిడి పీరయ్య అధ్యక్షతన ఎడ్లబండ్లతో ప్రదర్శన నిర్వహించి గ్రామ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్న సందర్భంగా తెలంగాణ రైతు సంఘం గౌరవాధ్యక్షులు కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు రైతులకు అరకొర సదుపాయాల పేరుతో నగదు సాయాలు అందిస్తూ రైతాంగం వ్యవసాయాన్ని నెట్టుకు వచ్చేలా చేస్తున్నారని, కానీ శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వాలు ఆలోచించక పోవడం శోచనీయమన్నారు. రైతు సంఘం సలహాదారులు సోమరామ్మూర్తి, ఘ రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి అంశాల రెడ్డి, కోశాధికారి రవీందర్, జిల్లా కమిటీ నాయకులు దుగ్గొండి మండల అధ్యక్షులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, దుగ్గొండి మండలం ప్రధాన కార్యదర్శి లాడే మోహన్ రావు, గీసుకొండ మండల కార్యదర్శి బరపటి రవీందర్, వంచనగిరి గ్రామ అధ్యక్షులు భీమిలి రామారావు, ఉపాధ్యక్షులు కంచె యాదగిరి, కార్యదర్శి కావటి బుచ్చయ్య, కాల్వ వేణు, ఎండి బషీర్, రంపిస సదానందం, మోకిడా బాబురావు, మేరుపల్లి సురేష్, నరసింహరావు, కుప్పాల సతీష్, బొల్లం సాంబయ్య, మోకిడే చందర్రావు, 150 మంది రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి




**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని అరుణోదయ డిగ్రీ & పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజు తెలిపారు. వాహనం నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. భీమారం శ్రీ అరుణోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకొని సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలేజీ కరెస్పాండెంట్ గుంటుక అరుణ, చైర్మన్ కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. నెహ్రూ యువ కేంద్ర యువజన వ్యవహారాల & క్రీడాల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరింటెండెంట్ దేవీలాల్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుమన్, విజయ్ కుమార్, డాక్టర్ లక్ష్మణ్, కళాశాల అధ్యాపక బృందం, యువజన నాయకులు మండల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ లో శ్రీ శ్రీలక్ష్మి భూలక్షి బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి నివాసంలో బొడ్రాయి కమిటీ అధ్యక్షులు తాటిపాముల భిక్షపతి అధ్యక్షతన స్థానిక కార్పొరేట్ ముఖ్య అతిథిగా ముఖ్య సమావేశం నిర్వహించాచరు. స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ మన శిరంగి రాజారాం తోటలో గ్రామ దేవత బొడ్రాయి మాత అనుగ్రహంతో గత సంవత్సరం అత్యంత వైభవంగా బొడ్రాయి అమ్మవార్ల ప్రతిష్టాపన చేసుకోవడం జరిగింది. అదేవిధంగా మొదటి వార్షికోత్సవం ఉత్సవాలలో భాగంగా ఈనెల 23న మహాగణపతి పూజ అనేక రకాల ప్రత్యేక పూజలు, హోమాలు, గ్రామస్తులచే జలాభిషేకం ప్రతి మహిళతో వచ్చి అమ్మవారికి అభిషేకం చేయాలన్నారు. అదేవిధంగా 24న అమ్మవార్లకు పంచామృత అభిషేకం, అలంకరణ వార్షికోత్సవ పూజ, కుంకుమార్చన, గుమ్మడికాయ పూజ, మధ్యాహ్నం ఒకటి గంటలకు బొడ్రాయి వద్ద మహా అన్న ప్రసాద వితరణ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తో పాటు స్థానిక గ్రామ బోడ్రాయి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సామగ్రి విరాళం



**వరంగల్ వాయిస్, నర్మెట్ట :** మండలంలోని హన్మంతాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైటెక్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ఆసియా సంస్థ యువ ఇంజినీర్లు రూ. 1,50,000 విలువైన క్రీడా పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సామల కమల హాజరై, గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్న వైటెక్ సిస్టం ఆసియా సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి జొన్నాల శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యాయులు గుర్రాల కరుణాకర్ రెడ్డి, సీఆర్పీ రవీందర్ లాల్, అంగన్‌వాడి టీచర్లు మమత, స్వప్న, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ వి.ఆశలత, సభ్యులు ఇట్టబోయిన రాజు, మూల కిరణ్ గౌడ్, నాగరాజు, కవిత, అంజనేయులు, రాములు, సాయిబాబా, శేఖర్, ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు:** ఆత్మకూర్ సబ్‌స్టేషన్ సమీపంలోని శ్మశాన వాటిక రహదారి కోసం నిర్మించనున్న సీసీ రోడ్డు పనులు గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు భయ్యా కుమారస్వామి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. సుమారు రూ.30 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఈ సీసీ రోడ్డు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, బరుపట్ల కిరీటి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ఆత్మకూరు అభివృద్ధికి మరింత ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జైపాల్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాడబోయిన రమేష్, యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి కాజా, తిరుమలగిరి మాజీ సర్పంచ్ బూర రాజేందర్, గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మండల కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన శ్యామ్, వడ్డేపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
మంగళవారం, మార్చి 18, 2025

# సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, పోచమ్మ మైదాన్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోచమ్మ మైదాన్ జంక్షన్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఫొటోలకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ వసీం, కొండా యువసేన జిల్లా అధ్యక్షులు, రేణిగుంట్ల శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కత్తెర శాల శ్రీధర్, చిలువేరు శ్రీనివాస్ కుచన రవీందర్, సందేల లాజర్, కార్పొరేటర్లు బసవరాజు కుమారస్వామి, సోమిశెట్టి ప్రవీణ్, వసుకుల బాబు, పోశాల పద్మ, ఓని స్వర్ణలత, భాస్కర్, గుండు చందన పూర్ణచందర్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, ముష్కమల అరుణ సుధాకర్, పల్లం పద్మ రవి, భోగి సువర్ణ సురేష్, బత్తిని అఖిల్, ఎండీ.అక్తర్, ఎలగొండ రవి, బిట్ల క్రాంతి, బైరగొని మనోహర్, బత్తిని నవీన్, వనం మధు, వంగరి సురేష్, మాచర్ల సాయి చందు, మండల సంతోష్, కటుకూరి రాజేష్, బైరగొని ఓంకార్, నాగపురి రాజ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు కెడల పద్మ, ధనలక్ష్మి, సోమ లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానులు పెద్ద ఎత్తున సంబరాల్లో పాల్గొన్నారు.

# సీపీని కలిసిన సీఏపీఎఫ్ సభ్యులు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కేంద్ర సాయుధ పోలీస్ బలగాల సంక్షేమ సంఘం (CAPF) గ్రూప్ సభ్యులు వరంగల్ జిల్లాకు కొత్తగా నియమితులైన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జి.సురేందర్ నాథ్, జనరల్ సెక్రటరీ ఎలిగేటి శ్రీనివాస్, కోశాధికారి కె. కిషోర్, వంగారి రాజేష్, రాతి పెల్లి రాజు, కందిక భాస్కర్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా




**వరంగల్ వాయిస్, దామెర :** హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ భవన్‌లో, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు జనుగాని అశోక్ అధ్యక్షతన మంగళవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, పంచాయతీ కార్యదర్శుల సమస్యలను టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి సోమన్న, గౌరవ అధ్యక్షులు శ్యామ్, కేంద్ర సంఘం సభ్యులు లక్ష్మీ ప్రసాద్, మొయిాజ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎండీ.రఫీ, జాయింట్ సెక్రటరీ వెంకటేశం, ఈసీ మెంబర్ ఆర్శం శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వెంకన్న గౌడ్, కోశాధికారి రాయకంటి రాజు, ఉపాధ్యక్షులు మనోహర్, ఎస్వీ కిషోర్, జాయింట్ సెక్రటరీలు లావణ్య, భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శివ శంకర్, ప్రవళిక, ఈసీ మెంబర్ రఘు, హనుమకొండ డివిజన్ అధ్యక్షులు యాదగిరి, పరకాల డివిజన్ అధ్యక్షులు వేణు మాధవ్, కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# కృత్యాధార పద్ధతితో విద్యార్థులకు మేలు

## ◆ ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్



**వరంగల్ వాయిస్, ఖిలావరంగల్ :** కృత్యాధార పద్ధతి విద్యార్థులకు బోధించడం వలన వారికి మేలు జరుగుతుందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు పి.మధుసూదన్ అన్నారు. ట్రస్మా (వడుప్సా), సైన్స్ అకాడమీ, టెక్ మహేంద్ర ఫౌండేషన్ల ఆధ్వర్యంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు 4 రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. మంగళవారం నగరంలోని ఉర్సుగుట్ట వద్ద గల జేఎస్ఎం పాఠశాలలో ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృత్యాధార పద్ధతితో విద్యార్థులకు బోధించడం, వారికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు తమకు అందుబాటులో ఉన్న వస్తువులతో బోధించడంతో విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు. ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ప్రైవేటు పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ట్రస్మాకే సాధ్యమైందన్నారు. శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు వారు నేర్చుకున్న శిక్షణ పద్ధతులతో బోధించి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ గా పి.స్రవంతి, రిసోర్స్ పర్సన్స్ గా డాక్టర్ తుర్కీ, డాక్టర్ రేవతి, డాక్టర్ సత్యానంద్, అబూబకర్, అమీర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ టామీ, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు సురేష్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ పంచకం నర్సయ్య, వర్ధన్నపేట మండల జోన్ ప్రధాన కార్యదర్శి హరికుమార్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, 60 మంది సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎంఎల్‌హెచ్‌పీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## ఉద్యోగ సంఘం నేత రామ రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, జనగామ:** నేషనల్ హెల్త్ మిషన్‌లో గత మూడు సంవత్సరాలుగా ప్రైమరీ హెల్త్ సెంటర్ల స్థాయిలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు (ఎం.ఎల్.హెచ్.పీ.) రూ. 44,000 వేతనంతో పాటు ఉద్యోగ భద్రతను కల్పించాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం జనగాం జిల్లా స్థాయి ఎం.ఎల్.హెచ్.పీ.ల సమావేశం గబ్బేట గోపాలరెడ్డి భవన్‌లో గంగరబోయిన జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ, సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం సమాన పని – సమాన వేతనం అందించాలన్న నిబంధనలను ప్రభుత్వం పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర రాష్ట్రాల్లో లాగే మన రాష్ట్రంలో కూడా ఎన్.హెచ్.ఎం ఉద్యోగులకు 5శాతం పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు (Performance-based incentives) అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కేతవత్ మహేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా పులి లావణ్య, బొల్లం జెస్సికా, ప్రధాన కార్యదర్శిగా కీర్తన, సహాయ కార్యదర్శులుగా ప్రవళిక, ప్రశాంత్, కోశాధికారులుగా శిరీష, మమత, ముఖ్య సలహాదారులుగా గంగరబోయిన జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.లిఖిత రాణిలు ఎన్నికయ్యారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఏ.గణేష్, ఎంఎల్.హెచ్.పీ.లు, పలువురు ఉద్యోగ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ జిల్లా మెడికల్ ఫోరం కమిటీ ఎన్నిక




**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం సర్వసభ్య సమావేశం మంగళవారం టీఎన్జీవోస్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పాలకుర్తి సదానందం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ మెడికల్ ఫోరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన టీఎన్జీవోస్ మెడికల్ ఫోరం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ రెడ్డి మరియు సత్యనారాయణ రెడ్డి, రాష్ట్రవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వరంగల్ జిల్లా మెడికల్ ఫోరం కమిటీలో అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్, కార్యదర్శి డి. నాగిరెడ్డి, కోశాధికారి బి. సంతోష్, సహాధ్యక్షులు జి. భాస్కర్, ఉపాధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, చక్రపాణి, కృపాదానం, యాదగిరి, వెంకటరమణ, సంయుక్త కార్యదర్శులు రఘు ప్రసాద్, అనిల్, డి. రవీందర్ కార్యనిర్వాహక కార్యదర్శులు జి. భాస్కర్, పి. సుధాకర్, ప్రచార కార్యదర్శి నేహా తేజస్విని, ఈసీ మెంబర్లు: సత్యనారాయణ, శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాదె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సిటీ అధ్యక్షుడు శంకేసి రాజేష్, జిల్లా బాధ్యులు రజనీకాంత్, కిరణ్, మెడికల్ ఫోరం రాష్ట్ర బాధ్యులు శివ, సత్యనారాయణ రెడ్డి, సుమన్ జిత్ర, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు భానుప్రకాష్, మల్లేశం, గజ్జల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఖిలాషాపూర్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి:** మండలంలోని ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు వేడుకగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ భారత రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యను ప్రాధాన్యతనిస్తూ కార్పొరేట్ స్థాయిలో విద్యను పేదలకు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న 5Eవ్యవస్థాపకుడు కేశిపెద్ది నర్సింహారాజు, సోషల్ మీడియా ప్రభావం వల్ల విద్యార్థుల్లో చదివే సామర్థ్యం తగ్గుతోందని, సరైన పేరెంటింగ్ నైపుణ్యాలు అవసరమని పేర్కొన్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల భయం పోవడానికి అనుసరించాల్సిన టిప్స్ వివరించారు. ప్రముఖ వైద్యుడు రమేష్ బాబు, సత్యసాయి సేవా సమితి సౌజన్యంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్లు అందజేశారు. ఈ వేడుకల్లో రిటైర్డ్ డిప్యూటీ డిఈవో మంగు జీవన్, మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, అంజిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు బూరుగు లావణ్య, పెండ్లి మల్లారెడ్డి, సమన్వయకర్తలు యాదవరెడ్డి, సరాబు శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, పంచాంక్షరీ, ఉపాధ్యాయ బృందం, ఫిజికల్ డైరెక్టర్ సోమన్న పాల్గొన్నారు. ప్రవీణ్ కుమార్, కళావతి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# కడియం శ్రీహరిపై అబద్ధపు ప్రచారం మానుకోండి

**నియోజకవర్గ ప్రజలు రాజయ్యను తరిమికొడతారు**

**గ్రామాలలో బీఆర్ఎస్‌కు పునాది లేదు**

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు**



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** ఉమ్మడి జిల్లాలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తాటికొండ రాజయ్యతో పాటు వారి బీఆర్ఎస్ నేతలు అబద్ధపు ప్రచారాలు మానుకోకపోతే ప్రజలు తరిమి కొడతారని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ హెచ్చరించారు. మంగళవారం రాంబాబు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి చేసే కాంగ్రెస్ నాయకులపై భారత రాష్ట్ర సమితి నాయకులు విమర్శలు మానుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, అందులో భాగంగానే మొన్న సీఎం సభలో 800 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారని, అలాగే మరో రెండు వందల కోట్లు మంజూరుకు ప్రణాళిక సిద్ధం చేసిందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే స్టేషన్ ఘనపూర్ కు ఒక ప్రత్యేకత ఉందని, కడియం శ్రీహరి చేస్తున్న అభివృద్ధి మీకు కనిపించడం లేదా అని వారు ప్రశ్నించారు. మచ్చలేని మహా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే మిమ్మల్ని ప్రజలు రాళ్లతో కొడతారని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీకి గ్రామాల్లో పునాది లేదని విమర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు వచ్చిన ప్రజలకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పీఎస్ఎస్ చైర్మన్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల నరేందర్ వరలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మినుముల వెంకట్ రెడ్డి, నామాల బుచ్చయ్య, మొహమ్మద్ భాషమియా, కడారి రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

■ బాధిత కుటుంబాలకు చల్లా పరామర్శ

**వరంగల్ వాయిస్ పరకాల :** విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధమైన ఘటన పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. విషయం తెలిసిన పరకాల మాజీ శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డిబాధితులు రేణుకుంట్ల కుమారస్వామి(ధర్మ), సమ్మయ్య కుటుంబాలను పరామర్శించారు. సంఘటన జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు, నిత్యావసర వస్తువులు, వంటసామాగ్రి, 5 క్వింటాళ్ల బియ్యం, రూ.1 లక్ష నగదు కాలి బూడిదైనట్లు బాధితులు మాజీ ఎమ్మెల్యేకు తెలుపుతూ వాపోయారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు. పరకాల తహసీల్దార్ తో ఫోన్ లో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఘటన స్థలాన్ని సందర్శించి ఇరుకుటుంబాలకు తక్షణమే బియ్యం, నిత్యావసర సరుకులు అందేలా చూడాలని కోరారు. బాధితులకు ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సాయం అందివ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు.



### మాజీ సర్పంచిని పరామర్శించిన చల్లా..

పరకాల మండలం అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచి శాతరాసి రమాదేవి కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాడపడుతుండగా మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదాన్ని స్వాగతిస్తున్నాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ నిన్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయం అని ఆయన ప్రకటించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఇదే సమయంలో ఈ బిల్లుకు బేషరతుగా మద్దతు తెలిపిన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు. బీసీ బిల్లు ఆమోదం తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటంపైన అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు.

# భక్తులకు మజ్జిగ పంపిణీ



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎండ తీవ్రతతో భక్తులు ఇబ్బంది పడకుండా నాగమల్ల రోజా జ్ఞాపకార్థంగా భర్త నాగమల్ల సుధీర్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నాగమల్ల వనమాల, ఆనంతుల సరోజన, కిట్స్ వాకర్స్ అసోసియేషన్ డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ పావుశెట్టి శ్రీధర్, మాజీ అధ్యక్షులు పుల్ల దుర్గారామ్, బోడ యుగంధర్, కీర్తి సూరన్న తదితరులు పాల్గొన్నారు.

# పైప్‌లైన్ నిర్మాణానికి చొరవ చూపుతా

◆ కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** డివిజన్ లో నూతనంగా వెలుస్తున్న కాలనీలలో ప్రజలకు మంచినీటి సౌకర్యాలు కల్పించడానికి పైప్ లైన్ల నిర్మాణం చేపట్టుటకు తాను చొరవ చూపుతానని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి తెలిపారు. 18న వరంగల్ మహానగరపాలక సంస్థ డీఈ ముజామిల్ తో కార్పొరేటర్ మరుపల్ల రవి డివిజన్ లో పైపులైన్ లేని ప్రాంతాల్లో తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఇటీవల కార్పొరేటర్ మరుపల్ల రవి మేయర్ గుండు సుధారాణికి డివిజన్ లో కొత్తగా వెలుస్తున్న కాలనీలలో పైపులైన్ లేక యజమానులు నల్ల కలెక్షన్లు పొందలేకపోతున్నారని ఉప్పురోని కుంటలో ఫ్లోరైడ్ వాటర్ వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రం ఇవ్వగా వెంటనే మేయర్ గుండు సుధారాణి స్పందించి పైప్ లైన్ లేని ప్రాంతాలను గుర్తించాలని డీఈ ముజామిల్ ను ఆదేశించగా డీఈ ముజామిల్ కార్పొరేటర్ మరుపల్ల రవితో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి తప్పకుండా పైప్ లైన్ వేయుటకు మేయర్ దృష్టికి తీసుకొస్తానని డీఈ ముజామిల్ ప్రజలకు తెలిపారు. కాలనీవాసులు పాపయ్య హరిప్రసాద్, హరిప్రసాద్, గణేష్, బాలు నాయక్, శ్రీకాంత్ రెడ్డిలు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షపాతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** విద్యా, ఉద్యోగ నియామకాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడాన్ని హర్షిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీ నేతలు సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి టపాసులు కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ బీ.సీ. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర నేత శంతన్ రామరాజు మాట్లాడుతూ బీసీ బిల్లు ఆమోదంతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పక్షపాతి అని మరోసారి చాటుకుందన్నారు. వివాదాలకు తావు లేకుండా అన్ని రాజకీయ పార్టీలు కలసి కట్టుగా బీసీ బిల్లును లోక్ సభలో ఆమోదింపజేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులగణన సర్వే నిర్వహిస్తామని చెప్పినట్లుగానే కులగణన సర్వే చేపట్టామన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను సందర్శించిన డీఆర్డీఓ



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులలో భాగంగా జరుగుతున్న వాటర్ హర్విస్టింగ్ కమ్యూనిటీ పాండ్ పనులను మంగళవారం డీఆర్డీఓ నరేష్ పరిశీలించారు. కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణి చేసి, కూలీలతో మాట్లాడుతూ కొలతల ప్రకారం పని చేస్తే ఒక్క రోజుకు రూ.300 వస్తాయని తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని ప్రదేశంలో కూలీలకు మంచి నీళ్లు, నీడ పందిరి, మెడికల్ కిట్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఏపీఓ హరీష్, టెక్నికల్ అసిస్టెంట్స్ రమేష్, శైలజ, శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్స్ రాజేందర్, కూలీలు పాల్గొన్నారు.

# ప్యాడ్లు,పెన్నుల పంపిణీ



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని తాడిచెర్ల, మల్లారం,పెద్ద తూండ్ల, వల్లెంకుంట హైస్కూల్ లో పదవ తరగతి చదువుతున్న 66 మంది విద్యార్థులకు సపోర్ట్ ట్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పరీక్ష ప్యాడ్ లు,పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు వీరమనేని సంపత్ రావు,పేరాల వెంకటేశ్వర్ రావు, కామ సమ్మయ్య, చెన్నూర్ దేవదానం, ఒల్లాల రమేష్, చిలకమారి వెంకటరాజు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానేరు వంతెన మరమ్మతులకు నిధుల కేటాయింపు




**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలం లోని పీవీ నగర్ సమీపంలోని మానేరు బ్రిడ్జి మరమ్మతులకు ఎట్టకేలకు నిధులు మంజూరు అయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లా లను కలుపుతూ మానేరు నదిపై 54 సంవత్సరాల క్రితం నిర్మించిన వంతెన మరమ్మతులు లేక ఇనుప చువ్వలు తేలి ప్రమాధకరంగా మారడంతో స్పందించిన ప్రభుత్వం వంతెన మరమ్మతులకు 40 లక్షల నిధులను మంజూరు చేసింది. గతంలో వంతెన దుస్థితిపై వరంగల్ వాయిస్ దినపత్రిక వరుస కథనాలు ప్రచురించింది. తాజాగా వంతెన మరమ్మతులకు నిధులు మంజూరు కావడంతో రెండు జిల్లాల ప్రజలతో పాటు వంతెనపై నుంచి ప్రయాణించే వాహన దారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయింది అని త్వరలోనే వంతెన మరమ్మత్తు పనులు ప్రారంభం అవుతాయని అధికారులు తెలిపారు.

# అంధకారంలో ఇస్లావత్ తండా

- వెలుగని విద్యుత్ దీపాలు
- పనిచేయని చేతి పంపులు
- పట్టించుకోని ప్రత్యేకాధికారులు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు అనే నానుడి ఉంది.. కానీ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో పాలన అస్తవ్యస్తంగా తయారైంది. సర్పంచ్ ల పదవీ కాలం ముగియడంతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో ప్రత్యేక అధికారులను నియమించారు. పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండాలో విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో అంధకారం నెలకొంది. ఇస్లావత్ తండా పరిధిలోని ధరంసోత్ తండా, భూక్యా తండా, మూడు చక్రాం తండా, మూడు బిచార్యి తండా ,మంగళిబోడు తండాలో స్థానికులు విద్యుత్ దీపాలు వెలగక చీకట్లో మగ్గుతున్నారు. రాత్రి పూట చీకట్లో ఏదైనా పురుగులు, విష కీటకాలు, పాములు, తేళ్లు కుడితే ప్రాణాలకే ప్రమాదం తలెత్తే అవకాశం ఉంది. దీంతో పాటు ఆయా తండాలో ఉన్న చేతి పంపులు (బోర్లు) పనిచేయడం లేదు. ఎండాకాలంలో తీవ్ర నీటి ఎద్దడి కారణంగా స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ నుంచి కూడా సక్రమంగా నీరు రావడం లేదు. పర్యవేక్షణ చేయాల్సిన ప్రత్యేక అధికారులు మాత్రం ఉద్యోగ బాధ్యతలు తప్ప, పాలన పరమైన చర్యలు తీసుకోవడం లేదని స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పాటు గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి కోసం ట్రెజరీ అకౌంట్ లో నయాపైసా కూడా లేదనే చర్చ జరుగుతోంది.

### చుట్టపు చూపుగా ప్రత్యేక అధికారులు..

ప్రత్యేక అధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారు. స్థానికంగా ఉండే పంచాయతీ సిబ్బంది తమతమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారు. గడువు ముంచుకు వస్తున్నా ఇంటి పన్ను వసూలు చేయడంపై దృష్టి సారించడం లేదని తెలుస్తోంది. ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంచార్జిగా కొనసాగుతున్నారు. ప్రత్యేక అధికారి సైతం ఇస్లావత్ తండా గ్రామం వైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. గిరిజన తండాలు పంచాయతీలుగా మారాయి తప్ప.. అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు అయిపోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఇస్లావత్ తండా పంచాయతీ పరిధిలోని తండాల్లో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఎండాకాలం దృష్ట్యా చేతి పంపులకు మరమ్మతు పనులు చేయించి తాగు నీరు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పూర్తి స్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శిని నియమించి ఇస్లావత్ తండా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఎమ్మార్పీఎస్ రిలే దీక్ష విరమణ



**వరంగల్ వాయిస్, దామెర:** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్ష నిరసన కార్యక్రమాన్ని బీజేపీ దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, దామెర గ్రామ అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దామెర గ్రామ ప్రధాన కార్యదర్శి వేల్పుల ప్రసాద్, నక్క రాజేందర్, కొడకండ్ల శ్రీనివాస్, వేల్పుల సారంగం, కొడకండ్ల కొమురయ్య, ఈరెల్లి హరీష్, దామెర ప్రశాంత్, దామెర నరేష్, దామెర చిన్ని, నాగవెల్లి మధు, ఈసంపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య ఆలయంలో మాజీ మంత్రి పూజలు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని వడ్లకొండ గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయంలో కాటమయ్య పండుగ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవాధ్యక్షులు పట్టాపురం ఎల్లగౌడ్, పట్టాపురం భిక్షపతి, మోడమ్ రమేష్ గౌడ్, సంఘం నాయకులతో పాటు, జిల్లా, మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, యువజన నాయకులు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో ముద్దాయికి పదేళ్ల జైలు శిక్ష

**వరంగల్ వాయిస్, మల్హర్ (మహా ముత్తారం):** భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం మహబూబ్‌పల్లి గ్రామానికి చెందిన అరినేని నరేష్ 2015లో అదే మండలానికి చెందిన ఓ వివాహితపై అత్యాచారం జరిపాడు. దీనిపై అప్పటి ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్ రావు కేసు నమోదు చేయగా, కాటారం సీఐ మహేష్ దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణలో ప్రభుత్వ అభియోగ శాఖ న్యాయవాది (పిపి) శ్రీనివాస్ వాదనలు వినిపించగా, భూపాలపల్లి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి నారాయణ బాబు నిందితుడికి 10 సంవత్సరాలు 6 నెలల కఠిన కారాగార శిక్షతో పాటు ₹1,500 జరిమానా విధించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జునరావులను జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే ప్రత్యేకంగా అభినందించారు.

## హోటళ్లు, జ్యూస్ పాయింట్లపై తనిఖీలు





**వరంగల్ వాయిస్, డోర్నకల్:** మండల కేంద్రంలో మహబూబాబాద్ ఫుడ్ ఇన్స్పెక్టర్ రోహిత్ రెడ్డి హోటళ్లు, జ్యూస్ పాయింట్లపై తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారిలో ఉన్న ఈ వ్యాపార స్థలాలను పరిశీలించి నాణ్యత మరియు శుభ్రత ప్రమాణాలను పరీక్షించారు. అపరిశుభ్రంగా ఉన్న హోటళ్ల యజమానులకు నోటీసులు జారీ చేసి, మహబూబాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో సంప్రదించి ఫైన్లు చెల్లించాలని ఆదేశించారు. ముఖ్యంగా, జ్యూస్ పాయింట్ యజమానులు నాణ్యతా ప్రమాణాలను పాటించి, కల్తీ లేని జ్యూస్ ప్రజలకు అందించాలని సూచించారు. తదుపరి దర్యాప్తులో భాగంగా, వీరిపై నిరంతర నిఘా ఉంచి, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామని విలేకరులకు వివరించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగినా... కాకతీయ హైస్కూల్ చదువుల చెట్టు నీడలో కలసిన 1999-2000 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు, 25 ఏళ్ల తర్వాత మళ్లీ ఒక్కటయ్యారు. కుటుంబ బాధ్యతలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు, ఒకేచోటకు చేరుకుని అప్యాయంగా పలకరించుకున్నారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, నిక్‌నేమ్‌లతో పిలుస్తూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యా దశలో చేసిన అల్లర్లు, అనుభవాలను మళ్లీ గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, వెంకట్ రెడ్డి, అశోక్, వీరేశం, వీరన్న, జానీ, మురళీ మొదలైన గురువులను సత్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కసుబుస్సుల కోటిలింగం, వంగ శ్రీను, పొరెడ్డి రాము, తిపర్తి అనిల్, గుడిపాటి రత్నాకర్‌లను అభినందించారు. ఈ వేడుకలో జయ, స్వప్న కుమారి, స్వప్న, సరిత, ఇందిర, రకర్ణ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సేవలు అందిస్తాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (TSNP-DCL) సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా గృహ, వ్యవసాయ, కమర్షియల్, పరిశ్రమల కొత్త విద్యుత్ సర్వీసులను పొందిన వినియోగదారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడారు. సర్వీసుల మంజూరులో ఏమైనా జాప్యం జరిగిందా? కాలపరిమితికి లోబడి మంజూరు చేస్తున్నారా? విద్యుత్ అధికారులు నియమ నిబంధనలను పాటిస్తున్నారా? వంటి కీలక విషయాలను ఆయన కూలంకషంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా నేరుగా వారితో మాట్లాడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వినియోగదారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, సేవలను మరింత మెరుగుపరిచేందుకు కట్టుబడి పని చేస్తామని తెలిపారు. నాణ్యమైన సేవలందించడంలో ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేస్తున్నారని వెల్లడించారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**వరంగల్ వాయిస్, పర్వతగిరి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం సంక్షేమ పథకాన్ని పురస్కరించుకుని పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ పాల్గొని, పథకానికి సంబంధించి వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్, జూలపెల్లి సురేందర్ రావు, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, బోట్ల వీరస్వామి, ఎండి సర్వర్, సుల్తానా, రావుల రాజు, మోహన్, బోట్ల వెంకన్న, ముక్కెర సుధాకర్, వంగ సాయి, రంజిత్, లోకేష్ పాల్గొన్నారు.



### హసన్‌పర్తిలో...

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి:** తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "రాజీవ్ యువ వికాసం" పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు ఈ పథకం ఎంతో ఉపయోగకరమని కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ పథకం ప్రారంభాన్ని హర్షిస్తూ వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీర సుధాకర్ ఆధ్వర్యంలో హసన్ పర్తి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగెళ్లపల్లి తిరుపతి, 66వ డివిజన్ అధ్యక్షులు కనుపర్తి కిరణ్, ఎర్రగట్టు ఆలయ కమిటీ అధ్యక్షులు ఆరెల్లి వెంకటస్వామి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్, శీలం రమేష్, కనపర్తి రాజు, పెద్దమ్మ నరసింహ రాములు, మాజీ సర్పంచ్ పుల్ల రవి, తిరుపతి, కోడెల మురళి, మేకల ఆనంద్ సహా యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ వాయిస్
సినిమా
మంగళవారం 18 మార్చి 2025
7

# స్పీడ్ పెంచిన రితికాసింగ్


చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుట్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.





# ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్...?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబీ29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.




## షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా?

పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం.

# అత్యధికంగా పన్ను చెల్లించిన బిగ్‌బీ

బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. అత్యధిక పన్ను చెల్లిస్తున్న సెలబ్రిటీగా చరిత్రకెక్కాడు. 2024–2025 సంవత్సరానికి బిగ్ బీ అమితాబ్.. సుమారు 120 కోట్ల ఆదాయ పన్ను చెల్లించారు. పన్ను చెల్లింపుల్లో ఆయన షారూక్ ఖాన్, విజయ్‌లను దాటేశారు. గత ఏడాది షారూక్ ఖాన్ 92 కోట్ల ట్యాక్స్ చెల్లించారు. అయితే ఇప్పుడు ఆ రికార్డును బాలీవుడ్ నటుడు అమితాబ్ చెరిపేశారు. 82 ఏళ్ల ఆ స్టార్ నటుడు 2024–25 సంవత్సరానికి 120 కోట్ల పన్ను కట్టారు. కల్కి 2898 ఏడీ, వెట్టియాన్ చిత్రాల్లో అమితాబ్ నటనపై ప్రశంసలు కురిశాయి. బ్రాండ్ ఎండోర్స్‌మెంట్లతోనూ బిగ్ బీ ఆర్జన రెట్టింపు అయ్యింది. కౌన్ బనేగా కరోడ్‌పతి సీజన్ 16 ద్వారా కూడా ఆయన ఆదాయం పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వార కూడా అమితాబ్ తన ఆదాయాన్ని పెంచుకున్నది. చిత్రాలు, టాప్ బ్రాండ్లకు ప్రమోటర్‌గా అమితాబ్ అత్యధిక స్థాయిలో ఆర్జిస్తున్నారు. అయితే 2024–25 సంవత్సరానికి ఆయన సుమారు 350 కోట్లు ఆర్జించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన వ్యక్తుల్లో అత్యధికంగా ఆర్జిస్తున్న ఆర్టిస్టుగా అమితాబ్ నిలిచారు. పన్ను చెల్లింపుల్లో దేశ ప్రజలకు అమితాబ్ రోల్‌మోడల్‌గా ఉంటాడని ఓ వ్యక్తి తెలిపారు. సెక్షన్ 84, కల్కి 2898 ఏడీ సీక్వెల్‌లో కూడా అమితాబ్ నటిస్తున్నాడు.



# బాలికలే టార్గెట్

- కిలాడీ లేడీ అరెస్టు
- పోలీసుల అదుపులో మరో ఐదుగురు
- విచారణలో బయటపడ్డ ఘోరాలు
- వివరాలు వెల్లడించిన సీపీ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్ వాయిస్, క్రైం :** మైనర్ బాలికను అపహరించి వారిచేత వ్యభిచారం చేయించేందుకు యత్నించిన కిలాడీ లేడీతో పాటు వారి ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఆ లేడీ చేసిన అరాచకాలకు పోలీసులే అవాక్కయ్యారు. కొద్ది రోజుల క్రితం ఓ మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులకు దిమ్మతిరిగే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అమాయక మైనర్ బాలికలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తు మందుకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. వరంగల్ పోలీస్ కమిషనర్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన కిలాడీ లేడీ ముస్కు లత గత కొంత కాలంగా ల్యాదెళ్ల గ్రామంలో వ్యభిచార వృత్తిని కొనసాగిస్తోంది. తల్లి దండ్రులు మరణించడంతో ఒంటరిగా ఉన్న మైనర్ కు లత తన ఇంటిలోనే ఆశ్రయం కల్పించింది. డ్రగ్స్‌కు బానిసైన లత తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన మైనర్, నలుగురు యువకులతో కలిసి ఒక ముఠా ఏర్పడింది. అందరూ కలిసి ఇతర ప్రాంతాలనుంచి బాలికలను తీసుకొచ్చి వ్యభిచారం నిర్వహించడం ద్వారా పెద్ద మొత్తం డబ్బు సంపాదించవచ్చని భావించారు. దీంతో సదరు మైనర్ ఇంస్టాగ్రాం, సోషల్ మీడియాలో అట్రాక్షన్ కోసం ఫొటోలతో పాటు వీడియోలు పెడుతూ పలువురుని తమ వైపు ఆకర్షించేలా చేసుకునేవారు. బాలికలే లక్ష్యంగా ఈ కిలాడీ లేడీ వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించేవారు. వరంగల్ పరిధిలో పాఠశాలకు వెళ్లి వచ్చే సమయంలో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి.. వారికి దగ్గరవుతూ ఆ అమ్మాయిలను యువకులకు ఎరగా వేసి.. వచ్చే డబ్బులతో జల్సాలు చేసుకునేవారు. అయితే కిలాడీ లేడీకి డబ్బులు ఇచ్చే మానవ మృగాలు బాలికలు మత్తులో ఉండగా వారిపై అత్యాచారాలు చేసేవారు. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలేసి వెళ్లేవారు. ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తూ.. బాలికల జీవితాలను నాశనం చేసింది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలతోపాటు పక్క జిల్లాలకు కూడా తరలించినట్లు సమాచారం.

### 11న బాలిక కిడ్నాప్..

అయితే వరంగల్ మిల్స్ కాలనీ పోలీస స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం ఓ బాలిక మిస్సింగ్ కావడంతో ఆమె తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల తర్వాత బాలిక ఇంటికి చేరుకోవడంతో ఆమెను ఆరా తీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకువెళ్లిందని, ఆ తర్వాత తనకు ఏం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెకు డ్రగ్స్ ఇచ్చినట్లు తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు లేడీ గ్యాంగ్ చేస్తున్న అరాచకాలు తెలిసాయి. గత కొంత కాలంగా పాఠశాలకు వెలుతున్న బాలికను కలువడంతోపాటు ఆమెను మచ్చిక చేసుకునేందుకు ఖరీదైన వస్తువులను కూడా కొని ఇచ్చారు. అదే విధంగా మైనర్ తన ప్రియుడు అబ్దుల్ అఫ్నాన్ తో కలిసి బాలికకు మద్యం, గంజాయి తాగటం అలవాటు చేశారు. బాలికకు వీరిపై పూర్తి నమ్మకం కలుగగానే ఈ నెల 11వ తేదీన మైనర్ తన ప్రియుడు అబ్దుల్ అఫ్నాన్ తో పాటు మరో ఇద్దరు షేక్‌సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్‌లతో కలిసి కారులో బాలికను తరలించారు. తొలుత వారు గంజాయి కొనుగోలు చేసే మీర్జా ఫైజ్ బేగ్ వద్ద గంజాయిని కొనుగోలు చేసి నర్సంపేట శివారు ప్రాంతంలో నిందితుల్లో ఒకడైన షేక్‌సైలాని బాబాకు చెందిన ఓ పురాతన ఇంటికి బాధిత బాలికను తీసుకువెళ్ళి గంజాయి తాగించారు. మత్తులో ఉన్న బాలికపై షేక్ సైలాని బాబా అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాలికను నువ్వు రేపటి నుంచి మేము చెప్పినట్లు వినాలి లేకుంటే నువ్వు గంజాయి తాగుతుండగా, అత్యాచారం చేసేది సెల్‌ఫోన్ లో చిత్రికరించామంటూ భయభ్రాంతులకు గురి చేశారు. వాస్తవంగా వీడియా తీయకపోయినా ఈ వీడియోను బయట పెడతామని బెదిరించి సదరు బాలికను ములుగు క్రాస్ రోడ్డు వద్ద వదిలి అక్కడి నుంచి పారిపోయారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి నింధితులు ముస్కు లతతోపాటు మైనర్ బాలిక, శంబునిపేటకు చెందిన అబ్దుల్ అఫ్నాన్, షేక్ సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ అలియాస్ వదూద్ లను అరెస్ట్ చేశారు. వీరి నుంచి పోలీసులు 1.800 కిలోల గంజాయితో పాటు ఒక కారు, రూ.75వేల నగదు, నాలుగు సెల్ ఫోన్లు, ప్రధాన నిందితురాలి ఇంటి వద్ద భారీ స్థాయిలో కండోమ్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మిల్స్ కాలనీ ఇన్స్‌స్పెక్టర్ వెంకటరత్నం, ఎస్సైలు శ్రీకాంత్, సురేష్‌లతో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# కేటీఆర్ ఫాం హౌజ్ లీలలు బయటపెడుతా

### టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మాజీమంత్రి కేటీఆర్ అధికారమదంతో జన్వాడ ఫామ్ హౌజ్ లో నడిపించిన అక్రమ వ్యవహారాలన్నీ త్వరలోనే బయటపెడతామని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. కేటీఆర్ శని, ఆదివారాల్లో ఫాంహౌజ్ లో విచ్చలవిడిగా సాగించిన లీలలు, ప్రైవేట్ జెట్ విమానాల్లో చేసిన విహార యాత్రల వివరాలన్నీ వెల్లడిస్తానన్నారు. మంగళవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మంచి పేరు తెచ్చుకోవడాన్ని జీర్ణించుకోలేని కేటీఆర్ బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్నాడని ఆరోపించారు. అధికారం కోల్పోయిన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నపుడు కేటీఆర్ చేసిన అవినీతి వ్యవహారాలతో విసిగిపోయిన ప్రజలు బీఆర్ఎస్ ను శంకరగిరి మాన్యాలు పట్టించారని, అయినా ఇంకా బుద్ధి తెచ్చుకోవడం లేదన్నారు. కేటీఆర్ చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేస్తున్నాడని, కేటీఆర్ కు త్వరలోనే గుణపాఠం తప్పదని బండి సుధాకర్ హెచ్చరించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ బుద్ధి తెచ్చుకొని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని బండి సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు.

# పంప్ హౌస్ మోటార్ల ప్రారంభం

- నగరానికి విచ్చేసిన మంత్రులు ఉత్తమ్, పొంగులేటి

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల ఫేస్–3 ప్యాకేజ్ పంప్ హౌస్ మోటార్లను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో సాగునీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్ తో బయలుదేరిన మంత్రులు నేరుగా దేవన్నపేటకు చేరుకున్నారు. వీరికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతోపాటు ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆత్మకూరు వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి, సందరాజ్ సంతోష్, అయ్యాల రాంరెడ్డి, చిర్ర విజయ్, రామంచ ప్రభాకర్, శ్రీపతి మల్లేష్, గడ్డం శ్రీధర్, సాయి, చందు తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

**వరంగల్ వాయిస్, లేబర్ కాలనీ :** విద్యార్థులు పట్టుదలతో చదివి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు, చదివించిన తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని లయన్స్ క్లబ్ అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ మామిడాల రమేష్ బాబు కోరారు. మంగళవారం లేబర్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉషోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ అందజేశారు. మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ అల్ ది బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ యూత్ సభ్యులు బొమ్మగల్ల వంశీ, కుందారపు రామకృష్ణ, పందిరి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి శక్తిసదన్ అండ

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఆపదలో ఉన్నవారికి శక్తిసదన్ అండగా నిలుస్తోందని ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు గౌడ రమాదేవి అన్నారు. శక్తిసదన్ కార్యాలయంలో మంగళవారం మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తిసదన్ చేపడుతున్న కార్యక్రమాలపై రూపొందించిన కరపత్రాలను మహిళలకు అందించి అవగాహన కల్పించారు. జీవనోపాధితోపాటు బాధిత మహిళలకు విద్య, ఆరోగ్యం, ఆశ్రయం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శక్తిసదన్ సిబ్బంది పి.పద్మ, జి.జయశ్రీ, కె.సుజాత, జి.శ్రీనివాస్, టి.సుజాత తదితరులు పాల్గొన్నారు.






# ముగిసిన ఎర్రగట్టు బ్రహ్మోత్సవాలు

- విజయవంతమైన ఐదురోజుల జాతర

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** హసన్ పర్తి మండలంలోని ఎర్రగట్టు గుట్ట బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలు, గోవింద నామ స్మరణతో ఐదు రోజులపాటు జాతర కనుల పండువగా జరిగింది. హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం లోని ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు హోలీ పండుగ రోజు శుక్రవారం రాత్రి జరిగిన కల్యాణ మహోత్సవంతో ప్రారంభమై మంగళవారంతో ముగిశాయి.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శీలం రమేష్, కనపర్తి రాజు, పూలరాజు, శ్యామల, చింతల రమేష్, బిగుల్లా సురేష్, విజయేందర్, సధానందం, శ్రీనివాస్, గుండె మీది సంతోష్, శ్రీనాథ్ గౌడ్, ప్రశాంత్ కుమార్, మార్క రాజు, చిర్ర రాము, సంతోష్, గడ్డం అరుణ్, వరుణ్, సుమంత్, హసన్ పర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శీలం ముదిరాజ్, సెక్రటరీ పెద్దమ్మ శ్రీనివాస్, టైలర్ మాజీ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి, పెద్దమ్మ నరసింహారావు, సంతోష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com